ఈడీ కార్యాలయం ఎదుట ధర్నా చేద్దాం: బండి రమేష్

బాలానగర్, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): నేషనల్ హెరాల్డ్ విషయంలోని చార్జిషీట్లో ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడాన్ని నిరసిస్తూ గురువారం ఉదయం 10 గంటలకు చేపట్టబోయే నిరసన ధర్నా కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీజేపీ కక్ష సాధింపు చర్యలను నిరసిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన ఈ నిరసన కార్యక్రమం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఉదయం 9.30 గంటలకు పార్టీ నాయకులు, కార్యకర్తలందరు మూసాపేట చౌరస్తాకు చేరుకోవాలని, అక్కడినుంచి ఈడీ కార్యాలయానికి ర్యాలీగా తరలి వెళ్లాల్సి ఉంటుందని ఆయన వెల్లడించారు.



చలివేంద్రాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డితో స్నేహమిత్ర, రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు

చలివేంద్రం ప్రారంభం

బాలానగర్, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): సేవ చేసిన వారిని ప్రజలు మరచిపోరని కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. బాలానగర్‌కు చెందిన స్నేహమిత్ర మండలి ముఖ్య సభ్యుడు యాదిరెడ్డి జయంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం స్నేహమిత్ర మండలి ఆధ్వర్యంలో రెడ్డి సంక్షేమ సంఘం చలివేంద్రంలో యాదిరెడ్డి చిత్ర పటానికి కార్పొరేటర్, స్నేహమిత్ర మండలి, రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వాహన దారులకు ప్రజలకు కార్పొరేటర్, నిర్వాహకులు మజ్జిగను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెడ్డి సంక్షేమసంఘం అధ్యక్షుడు సోమిరెడ్డి, జనరల్ సెక్రెటరీ వీరేందర్ రెడ్డి సీనియర్ నాయకులు మందడి సుధాకర్‌రెడ్డి, రెడ్డి సంఘం, స్నేహమిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.


రోడ్డు పనులను ప్రారంభించి స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సబీహ బేగం

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

అల్లాపూర్, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్‌లో కార్పొరేటర్ సబీహ బేగం సీసీ రోడ్డు పనులను బుధవారం ప్రారంభించారు. రూ.15 లక్షల వ్యయంతో చేపట్టిన ఈ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను, కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ వినాయకరావు, అస్లం బేగ్, షేక్ అజీమ్, మహమ్మద్ రఫీ, ఉస్మాన్ జమీల్, దావూద్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



బాలానగర్, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని 35 నుంచి 40 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి మృతదేహాన్ని బాలానగర్ పోలీసులు మంగళవారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫిరోజ్‌గూడ అయ్యప్పస్వామి ఆలయానికి సమీపంలో పాడుబడిన ఓ భవనం వద్ద వ్యక్తి మృతదేహం ఉన్నదని స్థానికులు డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న బాలానగర్ పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని గాంధీ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. మృతుడి పేరు రాము అని, రోడ్లపై తిరుగుతూ భిక్షాటన చేస్తుంటాడని స్థానికులు కొందరు చెప్పారని కేసు దర్యాప్తు చేస్తున్న రామ్‌నారాయణ తెలిపారు. మృతుడి వివరాలు తెలిసిన వారు 9490617114, 8919338941 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

చైన్ స్నాచింగ్ నాటకమాడి అరెస్టయ్యాడు


ఆంజనేయులు

హైదర్‌నగర్, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): యజమాని దగ్గర సానుభూతి పొందేందుకు ఓ వ్యక్తి చోరీ నాటకమాడి పోలీసులకు చిక్కాడు. కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వసంతనగర్ కాలనీలో మెదక్ జిల్లా వల్లూరుకు చెందిన ముక్కెర ఆంజనేయులు(50) భార్య భాగ్యమ్మతో కలిసి నివసిస్తూ వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం వేకువజామున భార్య కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లగా ఆంజనేయులు వెనుక నుంచి వచ్చి ఆమె మెడలోని చైన్‌లాక్కుని వెళ్లాడు. తనకు ఏమీ తెలియనట్లు నటించి గుర్తుతెలియని వ్యక్తి చైన్ లాక్కెళ్లారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి అక్కడ ఎటువంటి ఆధారాలు లభించకపోవడంతో ఆంజనేయులను పోలీసులు ప్రశ్నించారు. పనిచేస్తున్న ఇంటి యజమాని బంగారు గొలుసు కొనిచ్చారు. అయితే రూ.30 వేలు అప్పు ఉండటంతో చైన్ దొంగతనంతో యజమాని దగ్గర సానుభూతి వస్తే డబ్బు ఇస్తాడని ఈ నాటకమాడినట్లు ఒప్పుకున్నాడు. గొలుసు స్వాధీనం చేసుకున్న పోలీసులు ఆంజనేయులును రిమాండ్‌కు తరలించారు.


గేమ్ జోన్‌ను ప్రారంభిస్తున్న దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ

ఇన్ఫినిటీ మాల్‌లో గేమ్ ఆన్ ప్లే జోన్ ప్రారంభం

చందానగర్, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం ఉంటుందని సినీ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ అన్నారు. చందానగర్‌లోని ఇన్ఫినిటీ మాల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన గేమ్ ఆన్ ప్లే జోన్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కాసేపు ఆటలాడి సందడి చేశారు. అన్ని రకాల ఆట వస్తువులు ఇక్కడ అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు అభిలాష్, శ్రావ్య తెలిపారు.

యువత రక్తదానం చేయాలి

గచ్చిబౌలి, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ జిల్లా ఆస్పత్రిలో వైద్యులు రక్తదానం చేశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ అనురాగిణి రెడ్డి ఆధ్వర్యంలో వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ అనురాగిణి రెడ్డి మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారికి రక్తం చాలా అవసరమని, యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చేయాలని కోరారు. ఆస్పత్రిలో తరచూ రక్తదాన శిబిరాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణ, ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ చంద్ర కృష్ణ పాల్గొన్నారు.

నాసిరకం ఐస్‌తో జాగ్రత్త

- నాణ్యత లేకుంటే రోగాల బారిన పడే ప్రమాదం
- ఐస్ లేకుండానే జ్యూస్‌లు తాగాలని సూచిస్తున్న వైద్యులు


కలర్‌ఫుల్ పానీయాలు తయారు చేస్తున్న వ్యాపారి

బాలానగర్, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): వేసవి కాలంలో ద్రవ పదార్థాలకు గిరాకీ పెరుగుతుంది. సపోటా, బత్తాయి, లెమన్, మామిడి జ్యూస్, లస్సీ వంటి పానీయాలను తాగేందుకు ప్రజలు ఇష్టపడుతుంటారు. కొందరు చల్లదనం కోసం ఐస్ వేయాలని అడుగుతుంటే.. మరికొందరు ఐస్ లేకుండానే తాగుతుంటారు. అయితే కొందరు వ్యాపారులు అత్యాశతో పండ్ల రసాల్లో అధిక మోతాదులో ఐస్‌ను కలిపి కస్టమర్లకు ఇస్తున్నారు. చల్లగా ఉందని నాణ్యత లేని పండ్ల రసాలను తాగిన వారు 24 గంటల్లోనే గొంతు, జీర్ణ సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్తే వైద్యులు చెప్పే మాటలు విని ఖంగు తినాల్సి వస్తోంది. వాడిపోయిన పండ్లు, వాటి వాసన గుర్తు పట్టకుండా ఉండేందుకు అందులో ఐస్ ముక్కలు వేసి చల్లగా ఇచ్చిన జ్యూస్‌ను తాగడం వల్లనే ఇలాంటి సమస్యలు వస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు.

నాసిరకం ఐస్‌తో ఇబ్బందులు

పండ్ల రసాలలో వినియోగించే ఐస్‌ను మంజీరా నీటితో కాకుండా బోర్ నీటితో తయారు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వీటికి తోడు మార్కెట్‌లో తక్కువ ధరకు లభించే కుళ్లిపోయిన, దెబ్బ తిన్న పండ్లను కొనుగోలు చేసి జ్యూస్‌లను తయారు చేస్తున్నారని కొందరు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి పానీయాలతో ప్రజలు అనారోగ్యంతో ఆసుపత్రుల చుట్టూ తిరుగుతుంటే వ్యాపారులు మాత్రం తమకేమి సంబంధం లేనట్టు వ్యవహరిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

అధికారుల నిఘా కరువు

వేసవి కాలంలో ఐస్, పండ్ల రసాల వాడకం ఎక్కువగా ఉంటుందని తెలుసు. కొందరు పండ్ల రసాలు, మరికొందరు కూల్‌డ్రింక్స్ వైపు మొగ్గు చూపుతుంటారు. అయితే అధికారులు మాత్రం ఎలాంటి తనిఖీలు చేయడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల నిఘా లేకపోవడంతో ఐస్ ఫ్యాక్టరీల నిర్వాహకులు, పండ్ల రసాల తయారీదారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ నాణ్యతకు తిలోదకాలిస్తున్నారని వినియోగదారులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాసిరకం ఐస్ ఫ్యాక్టరీలు, జ్యూస్ తయారీ కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నాణ్యత లేని ఐస్‌తో ఇబ్బందులు

ఐస్‌తో కలిపిన జ్యూస్ కూల్‌డ్రింక్స్ తీసుకోవడం వల్ల ఆ సమయంలో ఉపశమనం కలుగుతుంది. అయితే ఐస్ కలిపిన డ్రింక్స్ తాగినప్పుడు గొంతులో ప్లమ్ చిక్కబడి ఇన్‌ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంటుంది. పేగుల్లో కదలిక తగ్గి ఫ్యాట్ పెరిగి జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. గుండె జబ్బులు ఉన్న వాళ్లు ఐస్‌కు దూరంగా ఉండాలి. నాణ్యత లేని ఐస్ వినియోగంతో డయేరియా, గొంతు సంబంధిత సమస్యలు వస్తాయి.

- డా. సుంకవల్లి రామకృష్ణ, జనరల్ ఫిజీషియన్

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోట 15, వంకాయ 18, బెండకాయ 40, పచ్చి మిర్చి 35, బజ్జి మిర్చి 28, కాకరకాయ 35, బీరకాయ 35, క్యాబేజీ 10, బీన్స్ 55, క్యారెట్ 19, గోబి పువ్వు 18, దొండకాయ 23, చిక్కుడు కాయ 55, గోరు చిక్కుడు 40, బీట్‌రూట్ 17, క్యాప్సికం 38, ఆలుగడ్డ 24, కీర 15, దోసకాయ 23, సొరకాయ 12, పొట్లకాయ 18, కంద 85, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 17, మామిడి కాయ 15-20, అరటికాయ 8-9, చామగడ్డ 35, ముల్లంగి 4-5, చిలగడ దుంప 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 60-70, మునగ కాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 95, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ప్రజలకు నీటి ఇబ్బందులు కలిగిస్తే ఊరుకోం

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు


ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నీటి ఇబ్బందులు తొలగించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కోరుతున్న నియోజకవర్గ మహిళలు, కాలనీవాసులు

కూకట్‌పల్లి, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): పదేళ్ల కాలంలో నీటికష్టాలు రాకుండా చూసుకున్నామని ఇప్పుడు ప్రజలకు సరిపడా నీటిని కూడా అందించకుండా ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే ఊరుకోబోమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం కూకట్‌పల్లి కేపీహెచ్‌పీ రోడ్ నంబర్ 1, 2లకు చెందిన మహిళలు కాలనీవాసులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చి నీటి కష్టాలపై తమ గోడు వెళ్లబోసుకున్నారు. చాలా రోజులుగా సరిపడా నీరు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరిపై అక్రమంగా కేసులు కూడా పెట్టారని తమ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, బీఆర్ఎస్ హయాంలో ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా చూసుకున్నామన్నారు. కాంగ్రెస్ పాలనలో గతంలో బిందెలతో నీటికోసం ఎదురుచూసేవారమని అవే రోజులు మళ్లీ వచ్చాయని కాంగ్రెస్ పాలకులపై ఆయన మండి పడ్డారు. ప్రజలకు మంచినీరు అందించలేని విధాన పాలన ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు. అధికారులు ట్యాంకర్లను తప్పుదారి పట్టిస్తూ అందినకాడికి దండుకుంటున్నారన్నారు. ప్రజలపై అక్రమంగా కేసులు పెడుతూ, నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం సరికాదన్నారు. ఇలాగే కొనసాగితే జలమండలి కార్యాలయం ఎదురుగా పెద్ద ఎత్తున నిరసన చేపట్టాల్సివస్తుందని హెచ్చరించారు. నీటి సరఫరా మెరుగు చేసి ప్రజలకు నల్లానీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజవర్గ మహిళలు. పలు కాలనీవాసులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై ఎమ్మెల్యేకు వినతి

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ ఫేజ్-1, ఫేజ్-2లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని అసోసియేషన్ సభ్యులు బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలిసి విజ్ఞప్తి చేశారు. తాగునీటి సరఫరా సమయ వేళలతో పాటు లోప్రెషర్‌తో ఇబ్బందులు పడుతున్నామని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. 'మీకు నేనున్నా తాగునీటి సమస్యను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు జలమండలి అధికారులతో కలిసి ఈనెల 19న మీ వద్దకు వస్తా'నని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో శ్రీకాంత్‌రెడ్డి, టి.సాంబయ్య, వి. సాంబయ్య, నరసింహారెడ్డి, హేమసుందర్, శివారెడ్డి, విజయకుమార్ తదితరులు ఉన్నారు.



పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం : మందడి

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేద్దామని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు బుధవారం కేపీహెచ్‌బీ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని తొమ్మిదోఫేజ్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చేలా చూడాలన్నారు. గత కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ పార్టీ రజతోత్సవ వేడుకలకు భారీగా జనం వచ్చేలా తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, కార్యదర్శి రాజేష్ రాయ్, సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి, జనగాం సురేష్ రెడ్డి, కట్టా నరసింగరావు, పాతూరి గోపి తదితరులు ఉన్నారు.

బండి రమేష్ క్షమాపణలు చెప్పాలి

- దళిత ఐక్యవేదిక నాయకులు


అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న దళిత నాయకులు


క్యాండిల్స్‌తో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

బాలానగర్, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ జయంతి రోజునే కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అంబేడ్కర్‌కు చేసిన అవమానాన్ని దళిత సమాజం క్షమించదని దళిత ఐక్యవేదిక నాయకులు అన్నారు. సోమవారం కూకట్‌పల్లి దయార్‌గూడలో గుర్రపు బగ్గీలో అంబేడ్కర్ చిత్రపటాన్ని ఊరేగిస్తుంటే కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన బండి రమేష్ బగ్గీలో కాలుమీద కాలు వేసుకుని పెళ్లి కొడుకులా కూర్చున్నాడన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం రమేష్‌పై చర్యలు తీసుకోవాలని కూకట్‌పల్లి దళిత ఐక్యవేదిక సెంట్రల్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం 6 గంటలకు వై జంక్షన్ అంబేడ్కర్ విగ్రహం వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి క్యాండిల్స్‌తో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. రాజకీయ పరిణితి లేని బండి రమేష్‌కు దేశభక్తి ఎంత ఉందో తెలుస్తుందన్నారు. ఎక్కడెక్కడో అంబేడ్కర్ విగ్రహాలు పెట్టించి, ప్రస్తుతం జై గాంధీ, జై భీమ్ కార్యక్రమాలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకున్నంత మాత్రాన అంబేడ్కర్‌కు చేసిన అవమానం సమసిపోదని, రమేష్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక అధ్యక్షుడు ఎడ్ల ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల కవిత, కూకట్‌పల్లి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొట్టు విష్ణు, బీజేపీ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి ముత్యపాగ శ్రీనివాస్, మాలమహానాడు అధ్యక్షుడు పబ్బతి కృష్ణ ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు.

'రాక్ గార్డెన్' పార్కులో తాగునీటి వసతి


నీటిని పట్టుకుంటున్న చిన్నారులు, మహిళలు

అల్లాపూర్, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): సున్నం చెరువ వద్దనున్న రాక్ గార్డెన్ పార్కుకు వచ్చే వాకర్స్ కోసం గాయత్రి నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు తాగునీటి వసతి కల్పించారు. మహిళలు, వృద్ధులకు ప్రయోజకరంగా ఉండేందుకు వాష్ రూంలను సైతం ఏర్పాటు చేశామని సంక్షేమ సంఘం ప్రతినిధి జితేంద్ర తెలిపారు. వాకర్స్‌కు తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లను ఏర్పాటు చేసినందుకు సంక్షేమ సంఘం సభ్యులను అభినందించారు.

మహాసభను విజయవంతం చేయండి: నర్సింహ యాదవ్



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్


కార్యకర్తలతో కలిసి చలో వరంగల్ మహాసభ పోస్టరు ఆవిష్కరణ

ఓల్డుబోయినపల్లి, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రజతోత్సవ మహా సభను విజయవంతం చేయాలని ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదేశాలు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవం కృష్ణారావు సూచనల మేరకు తన నివాసంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమావేశాన్ని ఏర్పాటు చేసి డివిజన్ నాయకులతో కలిసి చలో వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ నేతల అబద్ధపు హామీలను నమ్మి కాంగ్రెస్ పార్టీని గెలిపించిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పాలన రెండేండ్లు పూర్తి కాకుండానే ప్రభుత్వం తీరుతో విసిగి వేజారి పోయారని ఆరోపించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా కనీసం ప్రజల సమస్యలను కూడా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు.బీఆర్ఎస్ ఆవిర్భావ సభలో కాంగ్రెస్ పాలనపై కేసీఆర్ చాకిరేవు పెట్టి పాలన తీరుపై ప్రజలకు పూర్తి క్లారిటీ ఇవ్వనున్నారని తెలిపారు.నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సభకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకర్ ఢీకొని గర్భిణి మృతి

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనాన్ని వాటర్ ట్యాంకర్ ఢీకొట్టిన ఘటనలో గర్భిణి అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన బుధవారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ కృష్ణ మోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. మాదాపూర్‌కు చెందిన శ్రీనివాస్ (30) ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తుంటాడు. ఈ క్రమంలో ట్యాంకర్ నడుపుతుండగా పర్వత్‌నగర్‌లో నివాసం ఉంటున్న మనీషాకుమారి(24) ఉదయం 7.40 గంటలకు భర్త శ్రీకాంత్ కుమార్‌తో కలిసి హైటెక్ సిటీలోని మై హోమ్ భుజ అపార్టుమెంట్ వైపు ద్విచక్రవాహనంపై ఆస్పత్రికి వెళ్తుండగా ట్యాంకర్ వెనుక నుంచి వచ్చి ఢీకొట్టింది. దీంతో మనీష అక్కడికక్కడే మృతి చెందగా శ్రీకాంత్‌కు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ట్యాంకర్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్‌ను అదుపులోకి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విఘ్నేశ్వర ఆలయాల్లో ఘనంగా పూజలు

భెల్‌కాలనీ, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): చైత్ర బహుళ చవితి పర్వదినం సందర్భంగా బుధవారం వినాయకస్వామి ఆలయాల్లో విశేష పూజలు జరిగాయి. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లో గల సిద్దివినాయక స్వామి ఆలయం, వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో గల విఘ్నేశ్వర ఆయాల్లో నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలను నిర్వహించారు. గరికపూజ, అర్చన, సహస్రనామార్చన, అభిషేకం నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి విశేష హోమం, పూజలు చేయగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శిల్పా ఎన్‌క్లేవ్‌లో..

చందానగర్, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): చందానగర్ శిల్పా ఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయంలో సంకట హర చతుర్థిని పురస్కరించుకొని బుధవారం విశేష పూజలు నిర్వహించారు.

మీకోసం..

కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): సమస్య ఏదైనా సరే మనకు గుర్తుకు వచ్చేది పోలీస్ స్టేషన్. యాక్సిడెంట్ కేసులు, వరకట్న వేధింపులు, దొంగతనాలు, దోపిడీలు, మోసాలు, సైబర్ నేరాలు ఇలా ఏదైనా సరే వెంటనే సంబంధిత పీఎస్‌లో ఫిర్యాదు చేయవచ్చు. కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 24/7 ఎప్పుడైనా ఫోన్‌చేసి సమాచారం ఇవ్వవచ్చు.

- మూసాపేట్ సెక్టార్, పి.నాగేశ్వరరావు, ఎస్.ఐ - 8712663145.
- రాఘవేంద్రనగర్ సొసైటీ, సేవాలాల్ తాండ, కైత్లాపూర్, అంబేద్కర్‌నగర్, ములుగు జయభారతి గార్డెన్, పవర్ నగర్, హబీబ్‌నగర్, శక్తినగర్, ముష్కిపేట్, యాదవ బస్తీ, జనతానగర్, ప్రగతినగర్, ఆంజనేయనగర్, గూడ్‌షెడ్ రోడ్డు,
- ప్రశాంత్‌నగర్ సెక్టార్, పి. రామకృష్ణ, ఎస్.ఐ - 8712568115.
- పాపారాయుడు నగర్, మైత్రి నగర్, సాయిబాబా నగర్, విజ్ఞానపురి కాలనీ, ఏవీబీ పురం, శ్రీశ్రీ నగర్, ప్రశాంత్ నగర్, రాజీవ్‌గాంధీ నగర్, వెంకటేశ్వర నగర్.
- కూకట్‌పల్లి సెక్టార్, పి.రామకృష్ణ, ఎస్.ఐ - 8712568115.
- కూకట్‌పల్లి, శాంతి నగర్, వెంకట్రావు నగర్, సంగీత్ నగర్, దయార్‌గూడ, దేవీ నగర్, శ్రీకృష్ణ నగర్, ప్రకాష్ నగర్, రామయ్య నగర్, శేషాద్రి నగర్, బాలకృష్ణ నగర్.
- బాలాజీనగర్ సెక్టార్, ఎస్. సతీష్ కుమార్ రెడ్డి, ఎస్.ఐ - 8712663147.
- బాలాజీనగర్, న్యూ బాలాజీ నగర్, వివేక్‌నగర్, ఐడీఎల్ ఏరియా, ఐడీఎల్ ఫ్యాక్టరీ, కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1 మజీద్, - వివేకానందనగర్ సెక్టార్, దీక్షిత, ఎస్.ఐ - 8712568329.
- వీవీ నగర్, ఏఎస్ రాజు నగర్, ఈనాడు కాలనీ, మెడికల్ సొసైటీ, సుమిత్రా నగర్, పటేల్‌కుంట పార్కు, విజయనగర్ కాలనీ, - భాగ్యనగర్ సెక్టార్, కె.నరసింహ, ఎస్.ఐ - 9640643483.
- భాగ్యనగర్ కాలనీ, జయానగర్ కాలనీ, సాయిచరణ్ కాలనీ, మాధవీ నగర్ కాలనీ, హెచ్‌ఎంటీ శాతవాహన నగర్ కాలనీ, ఇంద్రా హిల్స్, శంషీగూడ విలేజ్, మహంకాళీనగర్
- పెట్రోలింగ్-1 బీజేపీ కార్యాలయం వైపు.. 8333993410
- పెట్రోలింగ్-2 పోలీస్ స్టేషన్ వైపు.. 8333993411

యువత రక్తదానం చేయాలి

గచ్చిబౌలి, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ జిల్లా ఆస్పత్రిలో వైద్యులు రక్తదానం చేశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ అనురాగిణి రెడ్డి ఆధ్వర్యంలో వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ అనురాగిణి రెడ్డి మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారికి రక్తం చాలా అవసరమని, యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చేయాలని కోరారు. ఆస్పత్రిలో తరచూ రక్తదాన శిబిరాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణ, ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ చంద్ర కృష్ణ, ఆస్పత్రి బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న విజయ్‌కుమార్ తదితరులు

చలివేంద్రం ప్రారంభం

చందానగర్, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదపడతాయని హోప్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ కొండ విజయ్‌కుమార్ అన్నారు. చందానగర్ డివిజన్ పీజేఆర్ స్టేడియంలో బుధవారం హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. వేసవిలో ఎండలు మండుతున్నాయని, బాటసారులు, క్రీడాకారుల దాహార్తిని తీర్చేందుకు స్టేడియంలో చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. గత పదేళ్ల నుంచి ఇక్కడ చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మహిపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రాజశేఖర్, శాంతిభూషన్‌రెడ్డి, మారం ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


గేమ్ జోన్‌ను ప్రారంభిస్తున్న దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ

ఇన్ఫినిటీ మాల్‌లో గేమ్ ఆన్ ప్లే జోన్ ప్రారంభం

చందానగర్, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం ఉంటుందని సినీ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ అన్నారు. చందానగర్‌లోని ఇన్ఫినిటీ మాల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన గేమ్ ఆన్ ప్లే జోన్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కాసేపు ఆటలాడి సందడి చేశారు. అన్ని రకాల ఆట వస్తువులు ఇక్కడ అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు అభిలాష్, శ్రావ్య తెలిపారు.

వాటర్ ట్యాంకర్ ఢీకొని గర్భిణి మృతి

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనాన్ని వాటర్ ట్యాంకర్ ఢీకొట్టిన ఘటనలో గర్భిణి అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన బుధవారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ కృష్ణ మోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. మాదాపూర్‌కు చెందిన శ్రీనివాస్ (30) ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తుంటాడు. ఈ క్రమంలో ట్యాంకర్ నడుపుతుండగా పర్వత్‌నగర్‌లో నివాసం ఉంటున్న మనీషాకుమారి(24) ఉదయం 7.40 గంటలకు భర్త శ్రీకాంత్ కుమార్‌తో కలిసి హైటెక్ సిటీలోని షై హోమ్ భుజ అపార్టుమెంట్ వైపు ద్విచక్రవాహనంపై ఆస్పత్రికి వెళ్తుండగా ట్యాంకర్ వెనుక నుంచి వచ్చి ఢీకొట్టింది. దీంతో మనీష అక్కడికక్కడే మృతి చెందగా శ్రీకాంత్‌కు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ట్యాంకర్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్‌ను అదుపులోకి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చైన్ స్నాచింగ్ నాటకమాడి అరెస్టయ్యాడు


ఆంజనేయులు

హైదర్‌నగర్, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): యజమాని దగ్గర సానుభూతి పొందేందుకు ఓ వ్యక్తి చోరీ నాటకమాడి పోలీసులకు చిక్కాడు. కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలోని వసంతనగర్ కాలనీలో మెదక్ జిల్లా వల్లూరుకు చెందిన ముక్కెర ఆంజనేయులు(50) భార్య భాగ్యమ్మతో కలిసి నివసిస్తూ వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం వేకువజామున భార్య కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లగా ఆంజనేయులు వెనుక నుంచి వచ్చి ఆమె మెడలోని చైన్‌లాక్కుని వెళ్లాడు. తనకు ఏమీ తెలియనట్లు నటించి గుర్తుతెలియని వ్యక్తి చైన్ లాక్కెళ్లారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి అక్కడ ఎటువంటి ఆధారాలు లభించకపోవడంతో ఆంజనేయులను పోలీసులు ప్రశ్నించారు. పనిచేస్తున్న ఇంటి యజమాని బంగారు గొలుసు కొనిచ్చారు. అయితే రూ.30 వేలు అప్పు ఉండటంతో చైన్ దొంగతనంతో యజమాని దగ్గర సానుభూతి వస్తే డబ్బు ఇస్తాడని ఈ నాటకమాడినట్లు ఒప్పుకున్నాడు. గొలుసు స్వాధీనం చేసుకున్న పోలీసులు ఆంజనేయులును రిమాండ్‌కు తరలించారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం


గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

బాలానగర్, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని 35 నుంచి 40 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి మృతదేహాన్ని బాలానగర్ పోలీసులు మంగళవారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫిరోజ్‌గూడ అయ్యప్పస్వామి ఆలయానికి సమీపంలో పాడుబడిన ఓ భవనం వద్ద వ్యక్తి మృతదేహం ఉన్నదని స్థానికులు డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న బాలానగర్ పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని గాంధీ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. మృతుడి పేరు రాము అని, రోడ్లపై తిరుగుతూ భిక్షాటన చేస్తుంటాడని స్థానికులు కొందరు చెప్పారని కేసు దర్యాప్తు చేస్తున్న రామ్‌నారాయణ తెలిపారు. మృతుడి వివరాలు తెలిసిన వారు 9490617114, 8919338941 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.


రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్ సబీహ బేగం

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

అల్లాపూర్, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్‌లో కార్పొరేటర్ సబీహ బేగం సీసీ రోడ్డు పనులను బుధవారం ప్రారంభించారు. రూ.15 లక్షల వ్యయంతో చేపట్టిన ఈ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను, కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ వినాయకరావు, అస్లం బేగ్, షేక్ అజీమ్, మహమ్మద్ రఫీ, ఉస్మాన్ జమీల్, దావూద్ తదితరులు పాల్గొన్నారు.

తుది దశకు నాలా నిర్మాణ పనులు

- లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద తీరనున్న ట్రాఫిక్ సమస్య
- వారం రోజుల్లో ప్రారంభించే అవకాశం


లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద పూర్తయిన నిర్మాణ పనులు

చందానగర్, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద చేపట్టిన బాక్స్ నాలా నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. దీంతో ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలలో లింగంపల్లి రైల్వే బ్రిడ్జ్ వద్ద ట్రాఫిక్ సమస్య ఒకటి. చినుక పడితే చాలు ఎగువ ప్రాంతం నుంచి వరద నీరు అండర్ బ్రిడ్జ్ నుంచి బెల్ చౌరస్తా వద్ద గల ప్రధాన నాలాల్లో కలుస్తుంది. అండర్ బ్రిడ్జ్ వద్ద వరద నీటి ఔట్‌లెట్ సరిగా లేకపోవడంతో రెండు, మూడు మీటర్ల మేర వరద నీరు నిల్వ ఉంటుంది. బొల్లారం, మియాపూర్, చందానగర్, అమీన్‌పూర్, పటాన్‌చెరువు తదితర ప్రాంతాలకు చెందినవారు నిత్యం ఈ బ్రిడ్జ్ నుంచే రాకపోకలు సాగించేవారు. బ్రిడ్జ్‌లో వరద నీరు నిల్వ ఉండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. సమస్య తీవ్రతను గ్రేటర్ కమిషనర్, మేయర్, సైబరాబాద్ కమిషనర్ అప్పట్లో పరిశీలించారు. అప్పటి అసెంబ్లీ సమావేశంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో బాక్స్ నాలా నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.4 కోట్లు విడుదల చేసింది. ఈ నిధులతో గతేడాది వర్షాకాలం తరువాత ఎమ్మెల్యే నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సుమారు 9 నెలలు నుంచి రాత్రి, పగలు తేడా లేకుండా నిరంతరంగా పనులు చేశారు. తారానగర్ ప్రధాన నాలా నుంచి (డెత్) లెవల్ తీసుకుని నాలా నిర్మాణం చేపట్టారు. మొదట తారానగర్‌లో ఇళ్ల మధ్యలో పనులు చేపట్టి పూర్తి చేశారు. రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద పనులు కొంతకాలం వరకు నత్తనడకన సాగాయి. ఈ నేపథ్యంలో ఇటీవల ఎమ్మెల్యే గాంధీ నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం వరకు పనులు పూర్తిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీంతో ప్రస్తుతం నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. మరో వారం రోజుల్లో బ్రిడ్జ్ నుంచి రాకపోకలు సాఫీగా జరిగే అవకాశం ఉంది.

వారం రోజుల్లో పూర్తి కానున్న పనులు

ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు ఏడాది నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అండర్ బ్రిడ్జ్ వద్ద నిర్మాణ పనులు జరిగే సమయంలో కొన్ని రోజులు ఈ దారిని మూసివేశారు. మరికొన్ని రోజులు ఒకవైపు నుంచి రాకపోకలు సాగాయి. దీంతో వాహనదారులు ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఉదయం, సాయంత్రం వేళల్లో ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఈ క్రమంలో నిత్యం రాకపోకలు సాగించే వారికి మరో వారం రోజుల్లో సమస్య తీరనుంది.

త్వరలో అందుబాటులోకి

లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద చేపట్టిన బాక్స్ నిర్మాణ పనులు తదిదశకు చేరుకున్నాయి. మరో వారం రోజుల్లో పనులు పూర్తవుతాయి. నిర్మాణ సమయంలో కొన్ని సాంకేతిక సమస్యలు ఎదురైనా వాటిని అధిగమించి ముందుకు వెళ్లాం. త్వరలోనే అండర్ బ్రిడ్జి ప్రజలకు అందుబాటులోకి వస్తుంది.

- ఆనంద్, డీఈ శేరిలింగంపల్లి సర్కిల్-20

కేంద్ర పథకాలపై విస్తృత ప్రచారం

- శేరిలింగంపల్లి బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్


కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించేందుకు ఇంటింటికి తిరుగుతున్న రవికుమార్

గచ్చిబౌలి, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్నామని శేరిలింగంపల్లి బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ పేర్కొన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు గావ్ చలో-బస్తీ చలో పేరుతో బస్తీలలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడంతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను, అభివృద్ధిని ప్రజల్లో తీసుకెళ్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా లింగంపల్లి, ఆల్విన్‌కాలనీ డివిజన్లలో బుధవారం పర్యటించామన్నారు. బస్తీ దవఖానాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, స్మశానవాటికలు, పాఠశాలలు, దేవాలయాలను పరిశీలిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. శేరిలింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అపరిశుభ్రతకు నిలయంగా మారిందని. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. వన్ నేషన్-వన్ ఎలక్షన్, వక్ఫ్ సవరణ చట్టం, ట్యాక్స్ పరిమితిని రూ.12 లక్షలకు పెంపు వంటి కార్యక్రమాను ప్రజలకు వివరిస్తున్నట్లు రవికుమార్ తెలిపారు. బస్తీ బాట సందర్భంగా డివిజన్ అధ్యక్షులు వారి ఇళ్ల వద్ద పార్టీ జెండాలను ఆవిష్కరించడం, బీజేపీ దళిత నాయకుల ఇళ్లలో భోజనాలు చేయడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షుడు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ అందజేత


ఆల్విన్‌కాలనీ మహంకాళినగర్‌కు చెందిన మడపతి దివ్యకు రూ.2.75 లక్షల విలువైన సీఎం సహాయనిధి పత్రాలను ఆమె కుటుంబ సభ్యులకు అందజేస్తున్న పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

- హైదర్‌నగర్, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి)

విశ్రాంత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- బీహెచ్‌ఈఎల్ ఉన్నతాధికారులను కోరిన టాప్రా ప్రతినిధులు


హెచ్ఆర్ జనరల్‌తో సమస్యలపై చర్చిస్తున్న తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ప్రతినిధులు

భెల్‌కాలనీ, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ పరిశ్రమ అభివృద్ధి కోసం శ్రమించిన విశ్రాంతి కార్మికులు, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా) సంగారెడ్డి శాఖ ప్రతినిధులు బీహెచ్‌ఈఎల్ ఉన్నతాధికారులను కోరారు. అసోసియేషన్ ప్రతినిధులు వైకుంఠరావు, రామారావు, వెంకట్‌రెడ్డి, నాయుడు, దేవేంద్రాచారి తదితరులు బీహెచ్‌ఈఎల్ హెచ్‌ఆర్ జనరల్ మేనేజర్‌తో పాటు హెచ్‌ఆర్ ఏజీఎం అమిత్‌కుమార్, సత్యబాబులను కలిసి సమస్యలపై చర్చించారు. సెప్టెంబరు, 1, 2014 తరువాత 58 ఏళ్లు నిండి పదవీవిరమణ చేసిన వారిలో హయ్యర్ పెన్షన్ డిమాండ్ పత్రాలు 16 వందల మందికి వచ్చాయని, ఇప్పటి వరకు మూడు వందల మంది సంస్థకు తిరిగి కట్టాల్సిన రుసుమును డీడీ రూపంలో అందజేశారని తెలిపారు. దేశంలోని కేంద్ర ప్రభుత్వ సంస్థలైన పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఎన్‌టీపీసీ సంస్థల్లో పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు వారి వయస్సు ప్రకారం మానిటరీ రివార్డ్‌గా నగదు చెల్లింపు చేస్తున్నారని, బీహెచ్‌ఈఎల్‌లోనూ అది వర్తించేలా చూడాలని కోరారు. టౌన్‌షిప్‌లో అసోసియేషన్ కార్యాలయ ఏర్పాటుకు సహకరించాలని కోరారు.


క్రికెట్ అకాడమీని ప్రారంభిస్తున్న సాయిబాబా, గంగాధర్ రెడ్డి

క్రీడలతో దేహదారుఢ్యం పెరుగుతుంది

- కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

రాయదుర్గం, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): యువత దేహ దారుఢ్యం కోసం తప్పనిసరిగా క్రీడల్లో పాల్గొనాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పేర్కొన్నారు. రాయదుర్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన క్రికెట్ అకాడమీని వారు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ నిర్వాహకులు మొహ్మద్ తౌఫిక్, అర్జున్, దార్గుపల్లి నరేష్, పాండు, సలావుద్దీన్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

బండి రమేష్ క్షమాపణలు చెప్పాలి

- దళిత ఐక్యవేదిక నాయకులు


క్యాండిల్స్‌తో నిరసన వ్యక్తం చేస్తున్న దళిత నాయకులు

బాలానగర్, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ జయంతి రోజునే కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అంబేడ్కర్‌కు చేసిన అవమానాన్ని దళిత సమాజం క్షమించదని దళిత ఐక్యవేదిక నాయకులు అన్నారు. సోమవారం కూకట్‌పల్లి దయార్‌గూడలో గుర్రపు బగ్గీలో అంబేడ్కర్ చిత్రపటాన్ని ఊరేగిస్తుంటే కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన బండి రమేష్ బగ్గీలో కాలుమీద కాలు వేసుకుని పెళ్లి కొడుకులా కూర్చున్నాడన్నారు. కాంగ్రెస్ అధిష్టానం రమేష్‌పై చర్యలు తీసుకోవాలని కూకట్‌పల్లి దళిత ఐక్యవేదిక సెంట్రల్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం 6 గంటలకు వై జంక్షన్ అంబేడ్కర్ విగ్రహం వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి క్యాండిల్స్‌తో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. రాజకీయ పరిణితి లేని బండి రమేష్‌కు దేశభక్తి ఎంత ఉందో తెలుస్తుందన్నారు. ఎక్కడెక్కడో అంబేడ్కర్ విగ్రహాలు పెట్టించి, ప్రస్తుతం జై గాంధీ, జై భీమ్ కార్యక్రమాలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకున్నంత మాత్రాన అంబేడ్కర్‌కు చేసిన అవమానం సమసిపోదని, రమేష్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక అధ్యక్షుడు ఎడ్ల ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల కవిత, కూకట్‌పల్లి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొట్టు విష్ణు, బీజేపీ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి ముత్యపాగ శ్రీనివాస్, మాలమహానాడు అధ్యక్షుడు పబ్బతి కృష్ణ, ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వర ఆలయాల్లో ఘనంగా పూజలు


శిల్పా ఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయంలో పుష్పాలంకరణలో స్వామివారు

భెల్‌కాలనీ, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): చైత్ర బహుళ చవితి పర్వదినం సందర్భంగా బుధవారం వినాయకస్వామి ఆలయాల్లో విశేష పూజలు జరిగాయి. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లో గల సిద్ధివినాయక స్వామి ఆలయం, వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో గల విఘ్నేశ్వర ఆయాల్లో నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలను నిర్వహించారు. గరికపూజ, అర్చన, సహస్రనామార్చన, అభిషేకం నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి విశేష హోమం, పూజలు చేయగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శిల్పా ఎన్‌క్లేవ్‌లో..

చందానగర్, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): చందానగర్ శిల్పా ఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయంలో సంకట హర చతుర్థిని పురస్కరించుకొని బుధవారం విశేష పూజలు నిర్వహించారు. బుద్ధి, సిద్ధి సమేత లక్ష్మీగణపతి స్వామి వారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, హోమం, పుష్పాలంకరణ చేశారు. అనంతరం కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ మహా సభను విజయవంతం చేయండి

- నర్సింహ యాదవ్



మాట్లాడుతున్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్

ఓల్డుబోయినపల్లి, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రజతోత్సవ మహా సభను విజయవంతం చేయాలని ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మాయాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదేశాలు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవం కృష్ణారావు సూచనల మేరకు తన నివాసంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమావేశాన్ని ఏర్పాటు చేసి డివిజన్ నాయకులతో కలిసి చలో వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ నేతల అబద్దపు హామీలను నమ్మి కాంగ్రెస్ పార్టీని గెలిపించిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పాలన రెండేండ్లు పూర్తి కాకుండానే ప్రభుత్వం తీరుతో విసిగి వేజారి పోయారని ఆరోపించారు. ఇచ్చిన హామీలను నెర్వక పోగా కనీసం ప్రజల సమస్యలను కూడా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ సభలో కాంగ్రెస్ పాలనపై కేసీఆర్ చాకిరేవు పెట్టి పాలన తీరుపై ప్రజలకు పూర్తి క్లారిటీ ఇవ్వనున్నారని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సభకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ప్రజలకు నీటి ఇబ్బందులు కలిగిస్తే ఊరుకోం

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు


నీటి ఇబ్బందులు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యేను కలిసిన పలు కాలనీలకు చెందిన ప్రజలు

కూకట్‌పల్లి, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): పదేళ్ల కాలంలో నీటికష్టాలు రాకుండా చూసుకున్నామని ఇప్పుడు ప్రజలకు సరిపడా నీటిని కూడా అందించకుండా ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే ఊరుకోబోమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం కూకట్‌పల్లి కేపీహెచ్‌పీ రోడ్ నంబర్ 1, 2లకు చెందిన మహిళలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చి నీటి కష్టాలపై తమ గోడు వెళ్లబోసుకున్నారు. చాలా రోజులుగా సరిపడా నీరు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరిపై అక్రమంగా కేసులు కూడా పెట్టారని తమ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, బీఆర్ఎస్ హయాంలో ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా చూసుకున్నామన్నారు. కాంగ్రెస్ పాలనలో గతంలో బిందెలతో నీటికోసం ఎదురుచూసేవారమని అవే రోజులు మళ్లీ వచ్చాయని కాంగ్రెస్ పాలకులపై ఆయన మండి పడ్డారు. ప్రజలకు మంచినీరు అందించలేని విధాన పాలన ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు. అధికారులు ట్యాంకర్లను తప్పుదారి పట్టిస్తూ అందినకాడికి దండుకుంటున్నారన్నారు. ప్రజలపై అక్రమంగా కేసులు పెడుతూ, నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం సరికాదన్నారు. ఇలాగే కొనసాగితే జలమండలి కార్యాలయం ఎదురుగా పెద్ద ఎత్తున నిరసన చేపట్టాల్సివస్తుందని హెచ్చరించారు. నీటి సరఫరా మెరుగుచేసి ప్రజలకు నల్లానీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజవర్గ మహిళలు. పలు కాలనీవాసులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీలో తాగునీటి సమస్యపై..

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ ఫేజ్-1, ఫేజ్-2లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని అసోసియేషన్ సభ్యులు బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలిసి విజ్ఞప్తి చేశారు. తాగునీటి సరఫరా సమయ వేళలతో పాటు లోప్రెషర్‌తో ఇబ్బందులు పడుతున్నామని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. 'మీకు నేనున్నా తాగునీటి సమస్యను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు జలమండలి అధికారులతో కలిసి ఈనెల 19న మీ వద్దకు వస్తా'నని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో శ్రీకాంత్‌రెడ్డి, టి.సాంబయ్య, వి. సాంబయ్య, నరసింహారెడ్డి, హేమసుందర్, శివారెడ్డి, విజయకుమార్ తదితరులు ఉన్నారు.



జలమండలి అధికారి అశోక్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న రంగారెడ్డినగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు

బస్తీలో డ్రైనేజీ పైప్‌లైన్ వేయాలి :శివకుమార్

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి) : గురుమూర్తి నగర్ బస్తీలో భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ వేయాలని జలమండలి సీనియర్ అధికారి అశోక్ కుమార్‌కు రంగారెడ్డినగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి.శివకుమార్, సోషల్ మిడియా కో-ఆర్డినేటర్ పి.శ్రీనివాస్, కారం ప్రకాష్, శ్యామ్ బాబు, వెంకటేష్, నవీన్‌లు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గురుమూర్తి నగర్‌లో దాదాపు 15 సంవత్సరాల క్రితం వేసిన భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ ఉందని, బస్తీలోని పైప్‌లైన్ జాం అవుతూ నీరు పైకి వస్తుందని దీంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.



తైబజార్ వేలంను దక్కించుకున్న సత్యవతితో సంతకం చేయిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరనాయక్

రూ.23 లక్షలకు తైబజార్ వేలం

దుండిగల్, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ మున్సిపాలిటీలో తైబజార్ వేలం పాటను కమిషనర్ ఎస్.వెంకటేశ్వరనాయక్ నిర్వహించారు. తైబజార్ వేలంలో సత్యవతి, ఎల్.అరుణ్‌కుమార్, కె.శ్రీనివాస్, ఎ.గోపాల్‌రెడ్డి పాల్గొనగా గోపాల్‌రెడ్డి రూ. 22,00,000లకు పాడగా, ఎస్.సత్యవతి రూ. 23,00,000లకు పాడి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ జి. ప్రభాకర్, మేనేజర్ బి.లక్ష్మయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



రోగులకు పోషకాహారం ప్యాకెట్లు అందజేస్తున్న డాక్టర్ నవనీత

క్షయవ్యాధిగ్రస్తులకు పోషకాహార ప్యాకెట్లు

షాపూర్‌నగర్, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ప్రాథమిక కేంద్రంలో క్షయ వ్యాధిగ్రస్తులకు మందులు, చికిత్స చేయించుకొన్న వ్యాధిగ్రస్తులకు బుధవారం యుపీహెచ్‌సిలో మెడికల్ ఆఫీసర్ నవనీత పోషకాహారం అందజేశారు. ప్లాన్ ఇండియా స్వచ్ఛందసంస్థ వారు అందజేసిన న్యూట్రీషియన్ కిట్లు, పోషకాహార ప్యాకెట్లను అందించినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 20మంది టీబీ వ్యాధిగ్రస్తులకు రెండు నెలలకు సరిపడా పోషకాహారం అందజేశామన్నారు. మందులు వాడుతున్న రోజుల్లో రోగులందరూ క్రమం తప్పకుండా మందులు, పోషకాహారం తీసుకోవడం వల్ల త్వరగా కోలుకొనేందుకు అవకాశం ఉందని డాక్టర్ సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ సిరాజుద్దీన్, క్షయవ్యాధి విభాగం ఉద్యోగులు కిషోర్, మహేష్, షాపూర్‌నగర్ సిబ్బంది, ప్లాన్ ఇండియా ప్రతినిధులు రాధాక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ప్రభుత్వ స్థలంలో పనుల నిలిపివేత

పేట్ బషీరాబాద్, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి) : వరుస సెలవులతో కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జా.. పట్టించుకోని అధికారులు అనే శీర్షికన ఈ నెల 14న ఆంధ్రజ్యోతి లో ప్రచురితమైన కథనానికి హైడ్రా, హెచ్‌ఎండీఏ, కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ అధికారులు మంగళవారం ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సర్వే నెంబర్ 25/1లోని రంగారెడ్డి బండలోని ప్రభుత్వ స్థలంలో అధికారులు హైడ్రా, మండల సర్వేయర్లు స్థలాన్ని కొలతలు వేశారని, ఆప్రాంతంలో జరుగుతున్న పనులను నిలిపి వేసినట్లు కుత్బుల్లాపూర్ మండల డీటీ మల్లికార్జునరావు తెలిపారు. ప్రభుత్వ భూమిలో వినాయక నర్సరీ స్థలం, కట్టమైసమ్మ సమీపంలోని హెచ్‌ఎండీఏ స్థలంలో అధికారులు పర్యటించి, ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హైడ్రా, హెచ్‌ఎండీ, కుత్బుల్లాపూర్ మండల అధికారులు నరేందర్, జ్యోతి, విజయ్ కుమార్ ఉన్నారు.

చెత్తను తొలగించారు...

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్‌లో 'అధ్వాన్నం గా పారిశుధ్యం' అనే శీర్షికతో ఈనెల 14న ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. బుధవారం కుత్బుల్లాపూర్ డీసీ నర్సింహ సిబ్బందితో కలిసి బాపూనగర్‌లో పర్యటించి సమస్యలను పరిష్కరించారు. బాబూనగర్ నుంచి శ్రీరామ్ నగర్‌కు వెళ్లే రోడ్డులో మిలటరీ గోడ పక్కన ఉన్న చెత్తను తొలగించారు. అనంతరం డస్ట్ బిన్‌లను ఏర్పాటు చేసి అందులో చెత్తను వేయాలని ప్రజలకు సూచించారు.



సహపంక్తి భోజనం చేస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

సన్నబియ్యంతో మంచి స్పందన: ఎన్ఎస్‌యూఐ

షాపూర్‌నగర్, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పేదలకు సన్నబియ్యంతో సంతృప్తి పడుతున్నారని తెలంగాణ ఎన్ఎస్‌యూఐ నాయకులు గొల్ల జాన్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సన్నబియ్యం లబ్ధిదారు ఇంట్లో తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇందుజారెడ్డి, ఎన్ఎస్‌యూఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రితీష్‌రావు, తెలంగాణ రాష్ట్ర నాయకుడు పృధ్వీరాజ్‌తో కలసి గొల్లజాన్ భోజనం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, సన్నబియ్యం పంపిణీతో ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం కాలూరులో సన్నబియ్యం లబ్ధిదారు ఇంట్లో వారి కుటుంబసభ్యులతో కలసి సహపంక్తి భోజనం చేశారు. గతంలో దొడ్డుబియ్యంతో పోల్చితే సన్నబియ్యం పంపిణీ వేగంగా జరుగుతుందన్నారు.

సర్కారు భూమిలో దర్జాగా పాగా!

- నిజాంపేట్‌లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిలో ఇటుక, కంకర వ్యాపారం
- వాహనాల పార్కింగ్ వ్యాపారం చేస్తున్న కొందరు ఆక్రమణదారులు
- ఇంత జరుగుతున్నా చోద్యం చూస్తున్న అధికారులు



నిజాంపేట్‌లోని ఖాళీ స్థలంలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న ఇటుక, కంకర

నిజాంపేట్, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): బాచుపల్లి మండలం, నిజాంపేట్ కార్పొరేషన్, నిజాంపేట్ గ్రామ పరిధిలో రాజీవ్‌గృహకల్ప నివాసాల పక్కన కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని అధికారులు, ప్రజా ప్రతినిధులు గాలికి వదిలేశారు. దీంతో ఈ భూమిలో కొందరు ఆక్రమణదారులు చొరబడి ఇసుక, పౌడర్, ఇటుకల వ్యాపారాలకు అనుకూలంగా మార్చుకున్నారు. చీకటి పడిందంటే చాలు మద్యం సీసాలతో మద్యం ప్రియులు దర్శనం ఇస్తారు. ఆ స్థలాన్ని మరికొందరు వెహికిల్ పార్కింగ్‌గా మార్చుకున్నారు. వాహనానికి రోజుకు ఇంత అని మామూళ్లు వసూళ్లు చేస్తుంటారు. సర్వేనెంబరు 82 నుంచి 84 వరకు ఉన్న ఈ భూమిలో గత 2007లో అప్పటి సీఎం రాజశేఖరరెడ్డి హయాంలో నిజాంపేట గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ వాసులకు ఇక్కడ దాదాపు 50 నుంచి 60 ఇళ్ల పట్టాలను కూడా మంజూరు చేశారు. కానీ అధికారుల నిర్లక్ష్యంతో అప్పటి నుంచి ఇప్పటి వరకు ఉన్న ప్రజాప్రతినిధుల జోక్యంతో ఆ పట్టాలకు స్థలాలు కేటాయించలేక పోయారు. ఐదేళ్లనుంచి అధికారంలో ఉన్న నాయకులు ఆ స్థలాన్ని కాజేయడానికి విశ్వ ప్రయత్నాలు చేసినా సాధ్యం కాలేదు. చివరకు నిజాంపేట్‌కి చెందిన గత పార్టీ నాయకులు ఆ స్థలంపై కన్నేసి, ఇతరులెవ్వరూ అందులోకి చొరబడకుండా చూశారు. కానీ అదే నాయకులు ఆ స్థలాన్ని కాజేయడానికి తమ అనుచరుల ద్వారా ఆ స్థలానికి ఆనుకొని బోర్లు కూడా వేయించారు. వాటిని అడ్డుపెట్టుకొని కొందరు ఈ భూమి తమదేనని రంగంలోకి దిగారు. కానీ అదీ కూడా వారికి సాధ్యపడలేదు.



వాహనాల పార్కింగ్

గతంలో పట్టాల కోసం దళితుల ధర్నా

గత ప్రభుత్వ హయాంలో కొందరు నాయకులు ఆ స్థలాన్ని కొట్టేయాలని చూస్తున్న క్రమంలో గతంలో పట్టాలు పొందిన ఎస్సీ మహిళలు ఈ స్థలం తమదని, తమకు ఇచ్చిన పట్టాలను అమలు చేసి, స్థలాలు కేటాయించాలని ఆ స్థలం వద్ద వారు ఆందోళన చేశారు. ఆ తరువాత నేరుగా బాచుపల్లి మండల కార్యాలయం వద్దకు వెళ్లి ధర్నా చేపట్టి, నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికీ అదే స్థలంలో ఎకరాల కొద్దీ కబ్జాకు గురైంది. ఇంకా కాలయాపన చేస్తే ఉన్న స్థలం కూడా మాయమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అప్పుడున్న తహసీల్దార్ ఆ స్థలాన్ని కబ్జా కాకుండా చూస్తామని వారికి హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

దందా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

ఈ ప్రభుత్వ స్థలంలో కొందరు ఇసుక, ఇటుక, పౌడర్‌తో వ్యాపారం చేస్తూ, వాహనాలను పార్కింగ్ చేస్తూ డబ్బులు వసూళ్లు చేస్తున్నారు. సాయంత్రం అయ్యిందంటే చాలు ఇక్కడ బెల్టు షాపుల నుంచి మద్యం తెచ్చుకొని, ఈ ఖాళీ ప్రదేశంలో తాగడం కొందరికి అలవాటుగా మారింది. దీని కారణంగా ఘర్షణలు జరగడంతో ఎక్సైజ్ పోలీసులు కొందరిపై కేసులు కూడా నమోదు చేశారు. అ యినా వారి తీరు మారలేదు. అధికారులు దీనిపై దృష్టి సారించి, ఈ స్థలానికి పూర్తి రక్షణ చర్యలు చేపట్టాలి.



- రామచంద్రనాయక్, ఎస్టీసెల్ రాష్ట్ర నాయకులు

విషవాయువుల నుంచి విముక్తి కల్పించండి

సనత్‌నగర్ కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో మాజీ కౌన్సిలర్ కీసరి బాలమణి కృష్ణారెడ్డి వినతి

దుండిగల్, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ మున్సిపల్ పరిధిలోని కెమికల్ పరిశ్రమలు వదిలే విషవాయువులతో ఆ ప్రాంత ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని మాజీ కౌన్సిలర్ కీసరి బాలమణి కృష్ణారెడ్డి సనత్‌నగర్‌లోని కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గతంలో అడవులు ఎక్కువగా ఉండేవని, వ్యవసాయం ఎక్కువగా చేసే వారని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ జనావాసాలకు దూరంగా మెదక్ జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చెయ్యడం జరిగిందని, ప్రస్తుతం బౌరంపేట దుంగల్ తాండా-1, తాండా-2, గాగిల్లాపూర్, డిపో చంపల్లి, మల్లంపేట గ్రామాలు జీహెచ్‌ఎంసీలో విలీనం జరిగిందన్నారు. ఈ గ్రామ పరిధిలో కాలనీలు, గ్రేటెడ్ కమ్యూనిటీలు, ఇంటర్నేషనల్ స్కూల్స్, కార్పొరేట్ స్కూల్స్ పుట్ట గొడుగుల్లా వెలిశాయన్నారు. అవుటర్ రింగ్‌రోడ్డు ఎగ్జిట్ వల్ల రాకపోకలు సాగిస్తుండడం, ప్రయాణికులతో పొల్యూషన్ పెరిగిందని, పరిశ్రమల వల్ల చర్చి గాగిల్లాపూర్ ప్రాంతంలో బోర్లు వేస్తే గ్రౌండ్ వాటర్‌లో కెమికల్ దుర్వాసన వస్తుందన్నారు. ఈ ప్రాంతంలో చట్ట విరుద్ధంగా నడుస్తున్న కెమికల్, ప్లాస్టిక్ గోదాంలపై చర్యలు తీసుకోవాలని పీసీబీ అధికారులను మాజీ కౌన్సిలర్ కోరారు.



పొల్యూషన్ బోర్డు కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందించిన మాజీ కౌన్సిలర్

నీటి ఎద్దడిపై వినతి

అలాగే దుండిగల్ మున్సిపల్ పరిధిలోని బౌరంపేటలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని హెచ్‌ఎండబ్ల్యూఎస్ అధికారులకు మాజీ కౌన్సిలర్ కీసరి బాలమణి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు సంవత్స రాల నుంచి డీజీఎం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాలేదని బౌరంపేటలో రిజర్వాయర్లు పూర్తయిపోయి ఏడాది గడిచినా ఇంత వరకు ప్రారంభానికి నోచుకోలేదన్నారు. చర్చి గాగిల్లాపూర్‌లో కూడా నీటి ఎద్దడి ఉందని, ఈ ఏరియాలో ఇంత వరకు నీటి పైప్‌లైన్‌లు వేసిందే లేదని దీని వల్ల బోర్లు నీటితోనే వాడుతుండడం వల్ల ఆ నీళ్లలో కెమికల్ నీళ్లు కలిసి వస్తున్నాయన్నారు. దీంతో ప్రజలు చర్మ వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుండిగల్ విఘ్నేశ్వర్, మున్సిపల్ మహిళా మోర్చ అధ్యక్షురాలు రోజా, శ్రీను, నాయక్ పాల్గొన్నారు.

'సోనియా, రాహుల్‌పై కక్షపూరితంగానే చార్జిషీట్'



టీపీసీసీ ధర్నాలో పాల్గొన్న మహేష్‌కుమార్‌గౌడ్, శ్రీశైలంగౌడ్, తదితర నాయకులు

షాపూర్‌నగర్, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ పాల్గొన్నారు. నేషనల్ హెరాల్డ్ పత్రిక అంశంలో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలపై బీజేపీ ప్రభుత్వం కక్ష పూరితంగా చార్జిషీట్‌లో పేర్లు నమోదు చేయడాన్ని నిరసిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ ఈడీ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌లతో కలిసి పాల్గొన్నారు.

13వ రోజు కొనసాగిన కాంగ్రెస్ పార్టీ నాయకుల పాదయాత్ర

నిజాంపేట్, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ 13,14వ డివిజన్‌లో 13వ రోజు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల పాదయాత్ర కొనసాగింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి ఆదేశాల మేరకు సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, నిజాంపేట అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర నిర్వహించారు. రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇంటింటికి కరపత్రాలను అందజేశారు. అనంతరం ప్రజా సమస్యలను తెలుసుకుంటూ, వాటిని పరిష్కరించే దిశగా వెళతానని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కడియాల ఇందిర, జగదీష్ యాదవ్, జగన్‌యాదవ్, చిట్ల దివాకర్, చౌదరి, సురేష్ పాల్గొన్నారు.



జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర

ప్రజా సమస్యలపై కార్పొరేటర్ పర్యటన

జీడిమెట్ల, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి) : జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని సోమయ్యనగర్‌లో ప్రజాసమస్యలపై కార్పొరేటర్ కె. జగన్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా రోడ్డు నెంబరు 15లో సీసీ రోడ్డు, పలు వీధుల్లో నీటి సమస్యలపై కార్పొరేటర్ జగన్ దృష్టికి స్థానికులు తీసుకువచ్చారు. అనంతరం ఆయన బస్తీల్లో నెలకొన్న నీటి సమస్యపై జలమండలి కార్యాలయంలో వినతి పత్రాన్ని స్థానికులతో కలిసి అందజేశారు.

సోమయ్యనగర్, జగద్గిరినగర్, కూన మహాలక్ష్మినగర్, అంజయ్యనగర్, న్యూ రాజీవ్‌గాంధీనగర్‌ల్లో మంజీర నీటి సరఫరా సరిగా లేదని, మోటార్లు పెడితే పెనాల్టీ వేసి, కేసులు నమోదు చేస్తున్నారని అన్నారు. నీటిని సక్రమంగా సరఫరా చేస్తే ప్రజలు ఎందుకు మోటార్లు ఎందుకు బిగిస్తారని కార్పొరేటర్ జగన్ అధికారులను ప్రశ్నించారు.



బస్తీ వాసులతో కార్పొరేటర్ జగన్

హుక్కా సెంటర్‌పై దాడి: ఇద్దరిపై కేసు నమోదు

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి) : హుక్కా సెంటర్‌పై దాడి చేసి ఇద్దరిపై పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. పేట్ బషీరాబాద్ ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గుండ్ల పోచంపల్లి స్కైలైన్ కేఫ్ ప్రభుత్వం నిషేధించిన టుబాకో ప్రొడక్ట్స్, హుక్కా మెటీరియల్‌ను విక్రయిస్తున్నారని సమాచారం అందుకున్న ఎస్ఐ సురేందర్‌రెడ్డి, కానిస్టేబుల్స్ యాదగిరి, కృష్ణ హుక్కా సెంటర్‌పై దాడి చేశారు. ఎర్రోళ్ల శ్రీధర్, కె. మహేష్‌లను అదుపులోకి తీసుకొని హుక్కా పార్ట్స్ 8, హుక్కా ఫ్లేవర్స్ 8, అల్కాజోన్ వాటర్ 10, హుక్కా పెద్ద ప్యాకెట్లు 8, బ్రిక్ కూల్స్ బాక్సులు 8, ప్రొజెక్టర్ 1, బిల్డింగ్ మిషన్1 సీజ్ చేశారు.

24 గంటల్లో మృతదేహం ఆచూకీని ఛేదించిన పోలీసులు



మృతి చెందిన శివ (ఫైల్)

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 13న దూలపల్లిలోని లింగయ్య చెరువులో గుర్తు తెలియని వ్యక్తి ఆచూకీని 24 గంటలోనే పేట్‌బషీరాబాద్ పోలీసులు ఛేదించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పోలీసులు అతని ఫొటోను బస్టాప్, రైల్వే స్టేషన్ ప్రధాన కూడల్లో, నూతన భవనాల వద్ద నోటీసులు అంటించారు. మృతిని బంధువులు ఫొటోను చూసి మంగళవారం రాత్రి పేట్‌బషీరాబాద్ పోలీసులను ఆశ్రయించారు. మృతుడు ఛత్తీస్‌గఢ్, కోబ్రా జిల్లా రితియాకల్ గ్రామానికి చెందిన ఊరేటి శివ(33)గా గుర్తించారు. కొన్ని సంవత్సరాలుగా నగరానికి వలస వచ్చి లేబర్ పనిచేసుకుంటూ ఉన్నాడు. ఇటీవల దూలపల్లిలోని సృజనా అపార్టుమెంట్‌లో పనిచేస్తుండేవాడు. మృతునికి మద్యం తాగే అలవాటు ఉండడంతోనే 13న లింగం చెరువు సమీపంలో గల షాపులో తాగి వస్తుండగా ప్రమాదవ శాత్తు చెరువులో పడి మృతి చెందినట్లు తెలుస్తోంది.

స్థలం విషయంలో ఇరువర్గాల ఘర్షణ

ఒకరిపై ఒకరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



ఘర్షణ పడుతున్న ఇరువర్గాలు

గాజులరామారం, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి) : స్థలం విషయంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ స్థానికంగా ఉద్రిక్తతకు దారితీసింది. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సూరారం పోలీస్‌స్టేషన్ సీఐ భరత్ కుమార్ వివరాల ప్రకారం.. సూరారంలోని కృషి కాలనీకి చెందిన వరయ్య, కిరణ్ కుటుంబ సభ్యులు ఇరుగు, పొరుగు ఇళ్లల్లో ఉంటారు. అయితే 400 గజాల స్థలంలో 130 గజాల స్థలం తమది అంటే, తమది అంటూ మంగళవారం రాత్రి ఇరు వర్గాలు ఘర్షణకు దిగాయి. రాళ్లు, కర్రలతో ఒకరిపై ఒకరు దాడులు చేసుకొని తీవ్ర గాయాలపాలయ్యారు. అనంతరం వరయ్య కూతురు స్వరాజ్యం, కిరణ్‌లు ఒకరిపై ఒకరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకోవడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్సపొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి

జీడిమెట్ల, ఏప్రిల్16 (ఆంధ్రజ్యోతి): చికిత్సపొందుతూ గుర్తు తెలియని ఓవ్యక్తి మృతి చెందాడు. దాదాపు 35 ఏళ్ల వయస్సు కలిగిన వ్యక్తి ఈనెల 12వతేదీ రాత్రి సమయంలో పాపిరెడ్డినగర్ వద్ద అపస్మారక స్థితిలో పడిఉన్నాడు. అతడిని 108లో గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూ ఈనెల 14వ తేదీన మృతిచెందాడు. జగద్గిరిగుట్ట పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ కోసం పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించాలని సీఐ కేతురి నర్సింహ కోరారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలంగౌడ్

షాపూర్‌నగర్, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతిఒక్కరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. బుధవారం షాపూర్‌నగర్‌లోని తన నివాసంలో ఆయనను కలసిన పలువురు కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గం ప్రజలు, కాలనీల సంక్షేమ సంఘం నాయకులను స్థానిక సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, మహిళా సంఘాలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలి : ఆకుల సతీష్

గాజులరామారం, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ సర్వేనెంబరు 25/2లో 2008లో జీడిమెట్ల, పేట్ బషీరాబాద్‌లోని స్థలాన్ని 18 ఎకరాలు రాజీవ్‌గృహకల్పకు కేటాయించారు. 2017లో 59 జీవో కింద మళ్లీ ఏ విధంగా రెగ్యులరైజేషన్ పట్టాలు ఇచ్చారని ఆకుల సతీష్ బృందం బుధవారం కుత్బుల్లాపూర్ కార్యాలయం అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజీవ్‌గృహకల్పకు ఇండ్ల నిర్మాణం కేటాయించిన స్థలంలో జీవో 59 ద్వారా 248 గజాల చొప్పున ఇద్దరు వ్యక్తులకు రెగ్యులరైజేషన్ ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఈ విషయంపై పూర్తిస్థాయిలో రికార్డులను పరిశీలించి ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసు కొని, ఆ భూమిని ప్రజావసరాల కొరకు వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లస్వామి, అరుణ్‌రావు, ఈశ్వర్‌రెడ్డి, చందూ పాల్గొన్నారు.